GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
సోమవారం 13-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# ఎస్సారెస్పీ ఫేస్-2కు ఆర్డీఆర్ పేరు నామకరణం చేస్తాం

- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- ఆస్తుల అమ్ముకొని కార్యకర్తలను కాపాడిన దామన్న
- ఆర్డిఆర్ సంతాప సభతో జనసాంద్రంగా మారిన తుంగతురి
- ఆర్డిఆర్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండంత అండ
- ఆర్‌డిఆర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**తుంగతుర్తి/(క్రైమ్ మిర్రర్):** 40 సంవత్సరాల సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఉండి 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు మంత్రిగా, చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ జెండా మోసి, ఎంతోమంది నాయకుల గుండెల్లో చివరి స్థాయిగా నిలిచిపోయిన మహానీయుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తుంగతుర్తి మినీ స్టేడియంలో ఆర్డియర్ సంతాప సభ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలోని లింగాలలో పుట్టి కాంగ్రెస్ పార్టీ యువజన శాఖలో కోశాధికారిగా పనిచేసి, అంచెలంచెలుగా ఎదుగుతూ 1985 సంవత్సరంలో తుంగతుర్తిలో మొదటిసారి కమ్యూనిస్టు కంచుకోటపై ఎమ్మెల్యేగా

మిగతా 4లో




# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

- చైతన్యమైన దళితుల మధ్య రిజర్వేషన్ల పేరుతో వర్గపోరుకు నాంది
- శాస్త్రీయత లేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్లు..?
- మాల సామాజిక నేతల్లారా... రాజకీయ చెంచాగిరి వదిలేసి జాతిపట్ల ఉద్యమ పోరుకు మద్దతుగా నిలవండి
- విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

6లో

# కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

- కాంగ్రెస్ నాయకులు ఒక్క గజం అవినీతికి పాల్పడినా రాజకీయ సన్యాసం చేస్తా
- నిరూపించకుంటే మీరు రాజకీయ సన్యాసం చేస్తారా?
- 57/ఎ/2 సర్వే నెంబర్లు పంచాయతీ ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కట్టింది మీరు కాదా..!
- బీఆర్ఎస్ భూ కబ్జా బాగోతాలు ఒక్కొక్కటి బయట పెడతాం
- కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

7లో

# సైబర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్..

### 59 మంది నిందితుల అరెస్ట్

**హైదరాబాద్** సినిమాల పైరసీ గ్యాంగ్ పై తెలంగాణ సైబర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వివిధ ఆపరేషన్ల ద్వారా 8 రాష్ట్రాల్లోని 59 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్-2025లో నమోదైన సైబర్ కేసులు, అరెస్ట్ వివరాలు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. సెప్టెంబర్‌లో మొత్తం రూ.86,64,827లను బాధితులకు రిఫండ్ చేశారు సైబర్ పోలీసులు. సెప్టెంబర్‌లో 320 %చీజ్రా% ఫిర్యాదులు నమోదయ్యాయి.

### దేశవ్యాప్తంగా 257 కేసులు..

320 కేసుల్లో 222 కేసులు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లలో.. మరో 106 కేసులు జోనల్ సైబర్ స్టేషన్‌లలో నమోదయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ %-% 28, డిజిటల్ అరెస్ట్ -6, పార్ట్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్- 4 , మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ కేసులు- 2 , క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్ %-% 4, మూవీ పైరసీ %-% 3, జాబ్ ఫ్రాడ్ %-% 1, ట్రేడింగ్ ఫ్రాడ్ %-% 1, సోషల్ మీడియా ఫ్రాడ్స్ %-% 4, ఇతర కేసులు -2 నమోదయ్యాయి. 59మంది నిందితులపై దేశవ్యాప్తంగా 257 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మూవీ పైరసీ గ్యాంగుపై 74 కేసులు నమోదైనట్లు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.

### ఈ వెబ్‌సైట్ల ద్వారా చిత్రాల లీక్..

నిందితుల దగ్గరి నుంచి మొబైల్ ఫోన్లు -43, చెక్ బుక్స్ -9, పాస్‌బుక్స్ , 23 డెబిట్ కార్డులు , ల్యాప్ ట్యాప్‌లు - 4, సిమ్ కార్డులు - 21, షెల్ కంపెనీ స్టాంప్- 1 స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మూవీలను పైరసీ చేస్తున్న ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశారు సైబర్ పోలీసులు. సింగల్, హిట్ ది థర్డ్ కేసు, కుబేర సినిమాల పైరసీ కేసుల్లో ఐదుమంది నిందితులని అరెస్ట్ చేశారు. నిందితులు తెలంగాణ, తమిళనాడు, బీహార్, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. 1%ఝుఎఅశ్రీ దీశ్రీఖుర్‌వతీం, 5వీశీజఱవఓ =బశ్రీఓ% వంటి వెబ్‌సైట్ల ద్వారా పలు చిత్రాలను లీక్




చేస్తోంది ఈ మూవీ పైరసీ ముఠా. నిందితుల దగ్గర ఉన్న సీపీయూలు, ల్యాప్‌ట్యాప్స్, మొబైల్స్, హార్డ్ డిస్క్‌లని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సీజ్ చేశారు.

### రిటైర్డ్ డాక్టర్‌కి బెదిరింపులు..

మరోవైపు. సెప్టెంబర్‌లో డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.6,6000 కాజేసిన గ్యాంగ్‌ని అరెస్ట్ చేశారు హైదరాబాద్ సైబర్ పోలీసులు. మలక్‌పేటకు చెందిన రిటైర్డ్ డాక్టర్‌ని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకి దిగారు. మానసిక ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించారు డాక్టర్.మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులని అరెస్టు చేశారు సైబర్ పోలీసులు. మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ పేరుతో రూ.25 లక్షల మోసం చేశారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ Khoobsurat.Rishte ద్వారా వివాహం పేరుతో మోసం చేశారు. నిందితులు అనిశా మొహమ్మద్ యాసీన్, జోహార్ ఫాతిమా (కర్ణాటక), మహమ్మద్ అబ్దుల్ అమిర్‌ని (హైదరాబాద్) అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు %-% 2, ట్యాబ్ %-% 1, ల్యాప్‌ట్యాప్ %-% 1, పాస్‌బుక్స్ %-% 5, చెక్‌బుక్స్ %-% 3, డెబిట్ కార్డులు %-% 3 హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు..

# జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ అర్ధరాత్రి స్వయంగా వాహన తనిఖీ – అనుమానాస్పద వ్యక్తుల ఆరా



**మహబూబ్ నగర్** మహబూబ్‌నగర్ పట్టణంలో అర్ధరాత్రి జిల్లా పోలీసు అధికారి శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ గారు స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు రూరల్ సీఐ గాంధీ నాయక్ పాల్గొని ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్ల వద్ద అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై దృష్టి సారించారు. ఈ సందర్భంలో ఎస్పీ గారు మాట్లాడుతూ... "జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడమే మా ముఖ్య ధ్యేయం. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై కఠినంగా చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా రాత్రివేళల్లో పోలీసులు పహారా బలపరిచారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కానిస్టేబుల్ హల్‌చల్.. పోలీసులకు అప్పగింత..!

కొండాపూర్, అక్టోబర్ 12 : మద్యం మత్తులో కానిస్టేబుల్ హల్‌చల్ చేశాడు. ఆదివారం రాత్రి చందానగర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. మియాపూర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఏం.రాఘవేందర్ (%వీ ఝుస్త్రష్ట్రుజవఅవతీ%) మద్యం సేవించి కారు నడుపుతూ.. మరో కారుని ఢీకొట్టాడు. అంతటితో ఆగకుండా సదరు వాహనదారులను దుర్భషలాడుతూ వారి పైకి దాడి చేసేందుకు వెళ్ళాడు. మద్యం మత్తులో ఉన్న ఆతడు తాను పోలీసునంటూ వాళ్లను బెదిరించాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు రాఘవేందర్‌ను అడ్డుకుని పోలీసులకు అప్పగించినట్టు సమాచారం.

# ఈ మ్యూజియం నేటి యువతకు ఆశాకిరణం

సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియం నేటితరం యువతకు ఆశాకిరణంగా మారుతుందని చిలుకూరి బాలాజి దేవాలయ అర్చకుడు డా.సి.ఎస్.రంగరాజన్ అన్నారు. ఆదివారం నగరంలో ప్రారంభమైన భారతదేశపు తొలి సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియాన్ని రంగరాజన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది భవిష్యత్తు చిప్ సాంకేతికతలకు అంకితమైన ప్రథమ ప్రజల అనుభవ కేంద్రంగా నిలుస్తోందన్నారు. ఈ మ్యూజియాన్ని చూస్తుంటే తాను 1988లో బయోమెడికల్ ఇంజినీరింగ్ డిగ్రీ చదివిన రోజులు గుర్తొస్తున్నాయని, ఆ సమయంలో దేశంలో ఆవిష్కర్తలకు ఎలాంటి మద్దతు లేక ఇన్నోవేషన్ ఎకోసిస్టం లేకపోవడం వల్ల ఎంతో మందికి అవకాశాలు దకలేదన్నారు. తమ కాలంలో ఆలోచనలు ఉండేవి, కానీ వాటిని పెంపొందించేందుకు అవసరమైన మద్దతు లేకపోయిందన్నారు. ఈ ప్రదర్శనాకేంద్రం దేశ భవిష్యత్తు టెక్ నాయకులను తయారు చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. టీ-చిప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ 'ఇది కేవలం మ్యూజియం కాదు, భారతదేశపు సెమీకండక్టర్ భవిష్యత్తును ఆకారమిస్తోన్న టెక్నాలజీలకు గేట్వే' అన్ని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# 1820 సర్పంచ్,808 ఎంపిటిసి,79 జడ్పిటీసి లను కేటాయించాలన్న గోపి రజక




**రజకులను ఎస్సీలో చేర్చాలి రవీందర్**

**ఎబీడీఇ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించాలి యాదయ్య**

**పరిగి, అక్టోబర్ 12(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం పెంచే ఎన్నికలకు పోవాలని గోపి రజక అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి పరిగి నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, పరిగి మండల అధ్యక్షులు జగన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా సీనియర్ నాయకులు ముద్గుల్ చిట్యంపల్లి రాములు,ఉమ్మెంతల్ కృష్ణ,జిల్లా అధ్యక్షులు రవీందర్ , జిల్లా గౌరవ అధ్యక్షులు మొగులయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ హాజరై మాట్లాడుతూ 23 శాతం రిజర్వేషన్ ఉన్నప్పుడు 7 శాతం ఉన్న బీసీ ఏ కు 42 శాతం పెంచే ఎన్నికలకు పోవాలని బీసీ ఏ రిజర్వేషన్ 14 శాతం పెంచి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఏబిడిఇ పరంగా రిజర్వేషన్ పెంచుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 13003 ఉండగా 1820 సర్పంచ్,5773 ఉండగా 808 ఎంపిటిసి, 565 ఉండగా 79 జడ్పీటీసీ బీసీ ఏ కు సీట్లు కేటాయింపు జరగాలని వారన్నారు. పరిగి నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య మాట్లాడుతూ గంపగుత్తగా బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తే అణగారిన వర్గాలు నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏబిడిఇ పరంగా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అప్పుడే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రజక కులస్తుల ఎదుగుదల ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బస్వపురం చెన్నకేశవులు, సాయి గొట్టిముక్కల,పూడురు మండల అధ్యక్షులు వీరన్న , ప్రధాన కార్యదర్శి శ్రీనయ్య, బొంరస్ పేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, పెద్దలాల్ సంతోష్ పరిగి మరియు గోపాల్ కుల్కచర్ల తదితరులు పాల్గొన్నాచరు

# పోలియో నివారణ తల్లిదండ్రుల బాధ్యత: కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్

**ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి: కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు వ్యాక్సినేషన్ సెంటర్లను సందర్శించారు. గ్రామంలో గాంధీజీ విగ్రహ కూడలిలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ స్థానిక నేతలతో పాల్గొని 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లి పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా దేశాన్ని పోలియోరహిత భారతంగా నిలబెట్టడంలో భాగస్వాములు అవుతారని తెలిపారు. పోలియో పూర్తిగా




నిర్మూలించబడిన దేశంగా రూపుదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.పిల్లల భవిష్యత్తుకు పోలియో చుక్కలు తప్పనిసరి అని, అంగన్వాడీ, ఆశా వర్కర్ల పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జల్కం నాగార్జున, రాయికంటి సురేష్,అహ్మద్, అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ, యాదమ్మ ఆశా వర్కర్లు సబితా తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్టి కోటి శేఖర్**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏపూరి నరసింహ- పార్వతమ్మ దంపతుల కుమార్తె పూజ( సహస్ర)- సాయి కుమార్ దంపతుల వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్లో వారి వివాహ వేడుకలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి%�outy% ఒట్టి కోటి శేఖర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రుద్ర భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, ఏపూరి రమేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, ఉప్పల యాదయ్య, లింగంపల్లి జంగయ్య, రాచకొండ రమేష్, కొలుకుల పెల్లి యాదగిరి, రాస మల్ల రమేష్, సంపత్, శివ, అరుణ్, భూపేష్, ఈసం శివకుమార్, బత్తుల యాదగిరి, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో హుండి లెక్కింపు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో 16.10. 2025 గురువారం ఉదయం11.00 గంటలకు దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి,రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ కమిటీ ధర్మకర్తలు గ్రామ ప్రజలు తదితరుల సమక్షంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి హుండి లెక్కించడం జరుగుతుందని ఆలయ,కార్యనిర్వాణాధికారి సల్వాద్రి మోహన్ బాబు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# మింగుడు పోతలేదు



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 12(క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్యేలు వాళ్లే ఎంపీలు వాళ్లే ఎమ్మెల్సీ వాళ్లే జిల్లా చైర్మన్లు వాళ్లే అయినా...మింగుడు పోతలేదు నిద్ర పడతలేదు ఒక వర్గానికి ఎంత మోసం ఎంత కుట్రపూరిత ఆలోచన ఊహకైనా ఆలోచన రానియట్లేదు కదూ ముందుకు పడనీయకుండా కోర్టులో కేసులు కదూ ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్ర అణిచివేత కుట్ర అధికార పీఠం ఎంత రంజుగా ఉంటదో ఎంత మజా ఉంటుందో వాళ్లకు బాగా తెలుసు అందుకే ఒక్క క్షణం అధికారం లేకపోతే ఎంత అయోమయముగా ఉంటుందో వాళ్లకేరుక అందుకే వదులుకోలేకపోతున్నారు అందుకే చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారు మరి మనోళ్లకు ఎందుకు లేదు ఈ సోయి తాగుడు దంచుడు బుక్కుడేనా మోచేయి నీళ్లు తాగే బతుకేనా ఇంకా ఎన్ని ఏండ్లు రాజ్యాధికారం వదులుకుంటావు ఇంకా ఎన్ని మనసుకు తాకుల్లు తాకాలి ఇదే రిజర్వేషన్ ని ఎమ్మెల్యే ఎంపీల కూడా అమలు చేయాలని పోరు పెట్టు గద్దనెక్కేదాకా ఒక్కటై జై కొట్టు బాలు కత్తుల

# సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం

## సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 12(క్రైమ్ మిర్రర్):** సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమని, అవినీతి అధికారుల గుండెల్లో దింపే బాణమని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,అవినీతి కట్టడి చేసేందుకు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.చట్టాలకు అతీతులమని భావించే వారిని చట్ట పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఓపికతో చేసే ప్రతి పోరాటం ఫలితం ఇస్తుందన్నారు.సమాచార హక్కు చట్టం సామాన్యుడికి కొండంత ధైర్యం అని అన్నారు. ఇది ఒక చట్టం మాత్రమే కాదు,పాలనలో పౌరులు భాగస్వామ్యం కావడం.ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలన్నారు.

# మామిడిపల్లిలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ మామిడిపల్లి గ్రామంలో 12వ డివిజన్ అధ్యక్షుడు ఆదిలా జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి. ఓట్ చోరీకి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని బోయపల్లి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అధ్యక్షుడు కుమార్, నాయకులు విజయ్, నరేందర్, కృష్ణ, బాలకృష్ణ, రాము, రాము నాయక్, రాంబాబు, బిక్షపతి తదితర యువత పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేసిన

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏనుగు భారతమ్మ మరణించిన వార్త తెలుసుకొని... వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల నాయకుల ద్వారా పరామర్శించి10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిలువేరు నర్సింహ, నాయకులు చెక్క నరసింహ,బైకనినరేందర్ యాదవ్,మినుగు గోపాల్, చింతల లింగస్వామి,ఏనుగు శ్రీను, ఏనుగు మోహన్,ఏనుగు లాలు, బోయ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుత సమస్యలకు గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం – ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో 24, 26వ డివిజన్ ఎమ్ఆర్ఆర్ కాలనీ, శ్రీ సాయి ఓమ్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ లో డ్రైనేజ్ సమస్యలను పరిశీలించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి నోచుకోలేదని, సబితా ఇంద్ర రెడ్డి మంత్రిగా ఉన్నా కూడా మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ఏనాడు ఆలోచించలేదని ఇప్పుడు పక్క నియోజకవర్గాలకు వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, మహేశ్వరం అభివృద్ధి చేయడం లేదంటూ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, గత ప్రభుత్వంలో మీ నిర్లక్ష్యానికే కదా నేడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కాలనీలకు ఈ దుస్థితి పట్టిందని, మంత్రిగా, మహేశ్వరం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న కనీసం డ్రైనేజ్ వ్యవస్థ పనులను కూడా చేపట్టలేకపోయారని, బీఆర్ఎస్ ప్రభుత్వం, సబితా ఇంద్రారెడ్డి పాలనలోనే మహేశ్వరం నియోజకవర్గం అత్యంత నిర్లక్ష్యానికి గురైందని అలాంటి మీరు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన విమర్శలు



మానుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి గారి దృష్టికి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి దృష్టికి, కమిషనర్ సరస్వతి దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజ్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని కాలనీ ప్రజలకు ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ నెంబర్స్ వెంకట చారి, మాధవరెడ్డి, తారాచంద్, వీరులాల్, వెంకట్రాం, మోహన్ నాయక్, శశికాంత్, వీరన్న, జనార్ధన్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల నిలుపుదలపై మిర్యాలగూడలో నల్ల బ్యాడ్జీల నిరసన

**మిర్యాలగూడ, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు బీసీల హక్కుల పరిరక్షణకు బలమైన ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధం. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు.బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి అశోక్, కోలా సైదులు, ముదిరాజ్



మురళి, యాదవ్ దాసరాజు, జయరాజ్, నల్లగంతుల నాగభూషణం, గుడిపాటి కోటయ్య, నాయుడు భాస్కర్, నేతి సత్యనారాయణ, తోట వెంకటేశ్వర్లు, మల్లో సైదాచారి, ఈశ్వర చారి, క్రాంతి శ్రీనివాస్, తన్నీరు పాండురంగయ్య, ఓగుల సైదులు, గౌడ్ పసుల కాశ యాదవ్, లక్ష్మీనారాయణ, రిబ్బ రాంబాబు, పానుగంటి హరికిషన్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, పగిలి సైదయ్య, గంగుల బిక్షం, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ ఫేస్-2కు ఆర్డీఆర్ పేరు నామకరణం చేస్తాం

గెలిచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో నాంది పలికారు. మొత్తం తన 40 ఏళ్ల జీవితంలో 5 పర్యాయాల ఎమ్మెల్యేగా 2 పర్యాయాలు క్యాబినెట్ మంత్రి హోదాలో పనిచేసి సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గం ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉన్న వ్యక్తి దామోదర్ రెడ్డి అనే కొనియాడారు. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే మందులు సామెల్ రూ.50 వేలు లేకున్నా టిక్కెట్టు పొందిన గెలుపులో కీలకపాత్ర పోషించి, 52 వేల మెజార్టీ సాధించులకు కృషి చేసిన వ్యక్తి ఆర్డీఆర్ అని తెలిపారు. ఎస్సారెస్పీ ఫేస్–2కు ఆర్డీఆర్ పేరు నామకరణం చేయవలసిందిగా రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భారీ నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రతిపాదన చేసి వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురగా తక్షణమే ఆర్డీఆర్ పేరును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపడంతో సభా ప్రాంగణం కేరింతలతో హోరెత్తించింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రాజకీయంగా అవకాశం వచ్చినప్పటికీ వారి తనయుడు సర్వోత్తమ్ రెడ్డికి అండగా ఉంటామని తెలపడంతో ప్రజల అర్షద్వానాలతో చప్పట్లు కొట్టారు. 1985 నుండి నాటి వరకు ఆస్తులు అమ్ముకొని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నాయకుడు అని అన్నారు. నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏకై ఎమ్మెల్యేగా ఉండి, కక్షలు రాజకీయాలతో అనేక త్యాగాలు చేసిన వ్యక్తి , మహనీయుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకురావడానికి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాలములో ఎస్సారెస్పీ కాలువల వద్ద రక్తతర్పణం చేసిన ఘనత దామోదర్ రెడ్డి దేనన్నారు. మీ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం ఎస్సారెస్పీ జనాల కోసం పోరాటం చేశారు. 40 సంవత్సరాల సుధీర్ గా కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆస్తులు అమ్ముకొని కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ జెండాను కాపాడిన చరిత్ర కూడా దామన్నదేనని పేర్కొన్నారు. ఖమ్మంలో వెంకరెడ్డి, తుంగతుర్తిలో ఆర్డీఆర్ ఇరువురు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కార్యకర్తలకు అండదండగా ఉంటూ చరిత్ర సృష్టించిన వ్యక్తులు అని అన్నారు. ఆర్డీఆర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరంలోటే అని రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎస్సారెస్పీ జలాల కోసం రక్త దర్పణం చేసిన చరిత్ర దామోదర్ రెడ్డి దేనని కొనియాడారు. ఎస్సారెస్పీ ఫేస్2 ఆర్డిఆర్ పేరు ప్రతిపాదన చేయాలని, ముఖ్యమంత్రిని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆస్తుల అమ్ముకున్న చరిత్ర దామోదర్ రెడ్డి దేనిని అన్నారు.



## తల్లిదండ్రులు ఐదు సంవత్సరాలలో లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి

- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణలో పోలియో తిరిగి రాకుండా చూసేందుకు ఆదివారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ సహా ఆరు జిల్లాల్లో ప్రత్యేక పల్స్ పోలియో టీకా కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి లోని రాందేవ్ రావు హాస్పిటల్ ఏర్పాటు చేసిన శిబిరంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కేసులు నమోదవుతున్న పొరుగు దేశాల నుంచి రాకపోకలు ఉన్నందున ఐదేళ్ల లోపు ఉన్న దాదాపు 17.5 లక్షల మంది పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గణ విజయం సాధిస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోష్యం చెప్పారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల వెంకటరావు నగర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ చేసిన మంచి పనులను అలాగే నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించే దిశగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా శాంతియుతంగా తిప్పికొట్టేటట్టు అభివృద్ధితోనే సమాధానం చెప్పాలని, ఎక్కడా కూడా వ్యక్తి గత విమర్శలకు పోకుండా ముందుకు వెళ్లాలని సూచనలు చేశారు.





# జ్యోతి సంస్థ చేసే సేవలు అభినందనీయం

- నలుగురుతో ఏర్పడి 45 మందికి చేరుకున్న జ్యోతి సేవా సంస్థ
- 84వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న జ్యోతి సేవా సంస్థ

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ నగరంలోని సనత్ నగర్ లో గల ఆస్బెస్టాస్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించి సమాజానికి ఏదో ఒక మంచి చేయాలని ఆలోచనతో సుబ్రహ్మణ్యం, దయానంద్, సత్యనారాయణ, హనుమంతరావు లు జ్యోతి సేవా సంస్థను ఎన్నుకొని నిరుపేదలకు సేవలను అందించేందుకు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో 2004 జనవరి 26 న ప్రారంభించిన జ్యోతి సేవా సంస్థ ఈనాటికి ఆగకుండా దాదాపు 21 సంవత్సరాలు అదే కంపెనీలో విధులు నిర్వహించిన 15 మందిని వారి బోర్డు మెంబర్స్ గా చేర్చుకొని ప్రతినెల ప్రతి ఒక్కరూ 50 రూపాయల చొప్పున జమచేసి సంవత్సరానికి కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రస్తుతం 45 మందితో ఈ జ్యోతి సేవా సంస్థ కొనసాగుతుంది. ఈ తరుణంలో ఆదివారం ముషీరాబాద్ బస్టాండ్ వెనకాల గల నైటింగేల్ గర్ల్స్ హెూమ్ లో సుమారు



వందమందికి ఉచిత భోజనాన్ని అందించారు. జ్యోతి సేవా సంస్థల గా ప్రతి ఒక్కరు విధిగా చుట్టుపక్కల వారికి, నిరుపేదలకు యువత ముందుకు రావాలని జ్యోతి సేవా సంస్థ పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో తమకు తోచినంత సహాయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని జ్యోతి సేవా సంస్థఅధినేతలు తెలిపారు.

# రాందేవ్ రావ్ హాస్పిటల్ లో ఉచిత మేనోపాస్ మెగా శిబిరం

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల రాందేవ్ రావ్ హాస్పిటల్ లో ప్రపంచ మేనోపాస్ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉచిత మేనోపాస్ మెగా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ను నేషన్స్ బెన్ఫిట్స్ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ పత్తికొండ విజయ స్పాన్సర్ చేసారు. ఈ మెగా క్యాంపు డాక్టర్ ఛాయాదేవి (హెచ్ఓడి, ఓబిజి) ఆధ్వర్యంలో జరిగిన మెగా క్యాంపు లక్ష్మి కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ పత్తికొండ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం గా ఉంటే, కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ నేషన్స్ బెనిఫిటిస్ వారికీ ధన్యవాదములు తెలిపారు. మరో ముఖ్య అతిథి రోజా రంగా రావు హాజరై మాట్లాడుతూ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కోసం గా హాస్పిటల్ చేస్తున్న సేవలను కొనియాడారు. హాస్పిటల్ ఎండీ, డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజం ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి స్త్రీ మేనోపాస్ గురించి అవగాహన, క్యాంపు నిర్వహించాలని అన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ వారు రాందేవ్రావు ఆసుపత్రి కి రూ. 5,00,000 లక్షల విరాళాన్ని అందించారు. ఈ క్యాంపు లో ఫ్రెండ్స్ అఫ్



రాందేవ్ ఐటీ ప్రొఫెషన్ నేలపాలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని యోగ, ఫిజిఒథెరపీ విభాగాన్ని ప్రారంభించారు. ఈ క్యాంపు ను 200 మందికి ఉపయోగించుకున్నారు. ముగింపు కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారావేత్త సతీమణి సుజాత సూర్య రాజు పాల్గొని మేనోపాస్ మీద అవగాహనా సమాజానికి, స్త్రీలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేసినందుకు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో కుముదీని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అర్చన మోరే పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలి





- చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన మందుల శివకుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్క తల్లి తండ్రి ఐదు సంవత్సరాలు దాటిన చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ బస్తీ దవాఖాన లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో చుక్కల టీకా కార్యక్రమానికి కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పోలియో కేసులు నమోదు అవుతున్న సందర్భంగా ఐదు ఏళ్ల లోపు పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు ఐదు సంవత్సరాల వయసు ఉన్న ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల వారి బంగారు భవితకు బాటలు వేసినవరం అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఊహ, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, శంకర్రావు, వాణి, అనిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోసాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర







**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** అక్టోబర్ 12 : ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా..? వారు జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారు అని ప్రశ్నించారు..? ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉప-కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు..? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు. తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్రపన్ని అణిచి వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోర అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు, రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాల న్నారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా.. మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని గొంతెత్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజికవర్గం పూర్తిగా ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలియోను నిర్మూలిద్దాం చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆదివారం చేవెళ్ల పట్టణంలో మరియు శంకర్ పల్లి పట్టణంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యమానికి ముఖ్యఅతిథిగా హాజరై, చిన్నారులకు పల్స్ పోలియోలిచుక్కలు వేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వట్టినాగులపల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన 2వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ రామేశ్వరం ప్రభావతిప్రదీప్




**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగుపల్లిలోని వార్డు ఆఫీస్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ రామేశ్వరం ప్రభావతిప్రదీప్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో మహామ్మారిని తరిమికోట్టేందుకు 0%-%5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నిండు జీవితానికి..రెండు చుక్కలు

**పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవార్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని ఖైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ లో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై పిల్లలకు అందిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ తల్లితండ్రులందరు బాధ్యతగా తీసుకుని ఐదు ఏళ్ల వయస్సు లోపు ఉన్న పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో వ్యాధికి టీకా తప్ప మరోక పరిష్కరం లేదు కాబట్టి పిల్లల ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహించకుండా తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి ,బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,యాదగిరి ,శామీర్ షఫీ ,శ్రీనివాస్,ఫారీన్ ఖాన్ పాల్గొన్నారు.

## పున్నం రాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఒట్టి కోటి శేఖర్**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పున్నం నరసింహ - యాదమ్మ దంపతుల కుమారుడు పున్నం రాజు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, వట్టి కోటి శేఖర్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రుద్ర భాస్కర్, పున్నం మారయ్య, రాములు, ఏపూరి రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, లింగంపల్లి జంగయ్య, రాచకొండ లింగస్వామి,పున్నం కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.






# 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు దీక్షను కొనసాగిస్తాం: బిసి సంఘాలు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలోనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముందు రిలే నిరాహార దీక్షను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ... ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇచ్చినట్టే ఇచ్చి బీసీ రిజర్వేషన్ ను రద్దు చేయడం జరిగిందని ఇదంతా రాజకీయంలో కుట్రగా అనిపిస్తుందని మాకు ఇచ్చినట్లే ఇచ్చి "నోట్లో ముద్దను లాక్కున్నట్టు" చేశారని తెలిపారు. రాజకీయ నాటకంలో భాగంగా ప్రభుత్వం తొమ్మిదవ నెంబర్ జీవోను ఏర్పాటు చేసి బిల్ పాస్ చేసినా కానీ అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు దానిని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో దాఖలు చేయటంతో కోర్టు రాజ్యాంగానికి అనుగుణంగా 42 శాతాన్ని ఇచ్చిన జీవోను పై స్టే విధించడం జరిగింది. కానీ రాష్ట్రంలో బీసీల 60 శాతం ఉన్నప్పటికీ మేము కోరింది 42 శాతనీకే ఎందుకని కుట్రలు జరుగుతున్నాయో మాకు అర్థం కావడం లేదు మాకు ఉన్నన్ని మాకు ఇవ్వకపోయినా 42 శాతం ఇచ్చినా కూడా ఎందుకు అగ్రకులాలా వారికి నిద్ర పట్టడం లేదు ఆది అర్థం కావడం లేదు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు ఇస్తే ఏం ప్రాబ్లం అవుతుందని వారు ప్రశ్నించారు వెంటనే 42 శాతం రిజర్వేషన్ ను కల్పించి స్థానిక సంస్థల ఎలక్షన్లను నిర్వహించాలని వారు కోరారు లేని పక్షంలో ఈ దీక్షలను రాష్ట్రమంతాటా నిర్వహిస్తామని 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసీ సంఘాల నాయకులు ప్రభుత్వాని హెచ్చరించారు. సాయంత్రం



ఐదు గంటలలో వరకు ఈ దీక్షను కొనసాగించారు అనంతరం షాబాద్ మండల కురుమ సంగం అధ్యక్షులు మద్దూరి పాండు మరియు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేసిన సభ్యులు రాపోల్ నర్సింలు కురుమ, ఒగ్గు రాజు కురుమ, రాము చాకలి శ్రీశైలం, జక్కని శేఖర్, మద్దూరి పాండు, శ్రీనివాస్ గౌడ్, పాండు,చెందీప జంగయ్య, జడల రాజేందర్ గౌడ్,తమ్మలి రవిందర్, వెంకట్ యాదవ్, రమేష్ యాదవ్, చేవెళ్ల స్వామి, మాసయ్య, గడ్డం చంద్రయ్య, హరి శంకర్, కుర్వ సుదర్శన్, మంగలి సత్యనారాయణ,చిప్పిల్లాయి గోపాల్, రాపోలు సత్యనారాయణ, గణేష్ గౌడ్, రమేష్, ఒగ్గుమల్లయ్య,బీర్ల బీరయ్య, ఆంజనేయులు, హరికుమార్, విఠలయ్య, హనుమంతు, బీసీ సంఘ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై అవినీతి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిలు హెచ్చరించారు. ఇటీవల సర్వేనెంబర్ 57/ఎ/2 లో 72 గజాలు కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని టిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొనడం పట్ల ఆనంద్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఆ సర్వే నెంబర్లో 2017లో 51 ప్లాట్లకు లేఔట్ చేశారు. అప్పటి సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 47, 48, 49, 50, 51 ప్లాట్లలో మొత్తం 722 గజాలు గ్రామపంచాయతీకి ఇచ్చారు. 2020 కంటే ముందే మిగతా 46 ప్లాట్లు వెంచర్ నిర్వాహకులు అమ్మేశారు. గ్రామ పంచాయతీకి ఇచ్చిన ప్లాట్లకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తో కలిసి మాజీ చైర్మన్ సత్యం ఎల్ఆర్ఎస్ కట్టారని ఆనంద్ కుమార్ ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సబ్ రిజిస్టర్ అవినీతికి పాల్పడ్డారని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షాహిద్ చెందిన స్థలంలో ఇంత తతంగం జరుగుతుంటే ఆయనకు తెలియదా అని ఆనంద్ కుమార్ ప్రశ్నించారు. 2011లో 46 సర్వే నెంబర్లో గల 28 నెంబర్ ప్లాట్ 180 గజాలు అప్పటి సర్పంచ్ వికలాంగులకు కేటాయించారు. ఈ ప్లాటును 2023లో కోఆప్షన్ నెంబర్ ఖలీల్ రూ.9లక్షలకు గిరిధర్ అనే వ్యక్తికి అమ్మారు. ఆ ప్లాట్ వికలాంగులకు కేటాయించిన సంగతి తెలియక కొనుగోలు చేసిన గిరిధర్ తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నేటికీ ప్లాట్ అమ్మిన వ్యక్తి ఇంటి చుట్టూ తిరుగుతున్నాడని చెప్పారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ ప్లాట్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడైనా అవినీతికి పాల్పడ్డారని నిరూపిస్తే మేము రాజకీయ సన్యాసం తీసుకుంటామని.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని, ఒకవేళ మీరు నిరూపించకపోతే మీరు రాజకీయ సన్యాసం చేస్తారా అని ఆనంద్ కుమార్ టిఆర్ఎస్ నాయకులకు ప్రశ్నించారు. కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో గల వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ 2018లో పూర్తయింది అట్టి కాంప్లెక్స్ లో వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయినా నేటికీ కాంప్లెక్స్ యజమాని ఒక్క రూపాయి టాక్స్ కూడా మున్సిపాలిటీకి కట్టలేదని ఆనంద్ కుమార్ తెలిపారు. బిల్డింగ్ కొలతలు తీసుకోవడానికి వెళ్లిన మున్సిపల్ సిబ్బందిని తిట్టి తరమేస్తున్నారని ఆరోపించారు. కాంప్లెక్స్ నిర్మాణం సమయంలో ఆర్ అండ్ బి రోడ్డును కబ్జా చేసి నిర్మించాలని ఆనంద్ కుమార్ ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ సిబ్బందికి రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు వచ్చేవని వారికి వచ్చే జీతంలో సదరు ఏజెన్సీ వారు పిఎఫ్ డబ్బులు కూడా కట్టేవారు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఏజెన్సీ కాంట్రాక్టర్లు తొలగించి డైరెక్టుగా ఉద్యోగుల అకౌంట్లో ప్రతినెల జీతాలు జమ అయ్యేలా చేశారని కొనియాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తిలో 22 వార్డుల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆనంద్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఈరోజు అనగా 12 .10. 25 స్థానిక ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ పెరుమాల పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం జరుపుకొనుటకు సంతోషించుచున్నాము. గత సంవత్సరం 12.10.25 ఈశ్వర్ జ్యువెలర్స్ బంగారం ,వెండి నగల షోరూం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సర కాలం పాటు బంధుమిత్రుల శ్రేయోభిలాషుల సహకారంతో ఈరోజు ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటున్నాము మీయొక్క సహకారం ఆదరాభిమానాలు మాకు ఎల్లప్పుడూ ఇదే విధంగా అందిస్తారని ఆశిస్తూ అందించాలని కోరుకుంటూ అందరికీ ఇవే మా నమస్సుమాంజలిలు ఈ ఈసందర్భంగా ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము . ఈ కార్యక్రమంలో ఈశ్వర్ జ్యువెలర్స్ %వీ ణ% తురికేపల్లి సుజాత శరభలింగం లతా నాగ వెంకట అమిత్ ,ఉమా మహేష్ ,దండమూడి గిరిజ, రాము రాజేష్, మోహన్ బాబు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన గాదరి కిషోర్

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** నూతనకల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దేవిరెడ్డి మల్లారెడ్డి కుమార్తె శ్రీ వాసవి - వరుణ్ కుమార్ రెడ్డి వివాహం జిల్లా కేంద్రంలోని కేపిఆర్ ఫంక్షన్ హాల్ ఆదివారం లో జరగగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈనాటి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మందడి సోమిరెడ్డి,గాజుల తిరుమలరావు, బత్తుల సాయిల్ గౌడ్,మహేశ్వరం మల్లికార్జున్,కనకటి మహేష్,గుగులోత్ నర్సింగ్ నాయక్,రేసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలు వేసిన బీఆర్ఎస్ నాయకులు బ్యాగరీ విష్ణువర్ధన్

**గండిపేట(క్రైం మిర్రర్):** పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బ్యాగరీ విష్ణువర్ధన్, ధార వెంకటేష్, బక్కని సాయిలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి రెండేసి చోప్పున పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 18వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్ పాల్గొని చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈకార్యక్రమంలో ఓంనగర్ కాలనీ అధ్యక్షులు తీగుళ్ల షాములుగౌడ్, లక్ష్మణ్, వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అడికే మహేందర్



**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీగూడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో అడికే మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఆయన పోలియో చుక్కలు వేశారు.

## మణికొండలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహించారు. 18వ వార్డు పుప్పాలగూడ బస్తీ దవాఖానాలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్, మాజీ కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బైరాగిగూడలో పల్స్ పోలియో ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్‌లో పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహించారు. బైరాగిగూడ అంగన్‌వాడీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిభిరంలో మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు వేసిన మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో టీకాలు వేయించాల్సిందిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## బీజేపీ నాయకుడు మూల శ్రీనివాస్‌గౌడ్ సేవలు చిరస్మరణీయం



**గండిపేట(క్రైం మిర్రర్):** రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్‌గౌడ్ సేవలు చిరస్మరణీయమని సీనియర్ నాయకులు వై.శ్రీధర్ కొనియాడారు. ఆయన వర్థంతి సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్‌లోని శివాంజనేయ దేవాలయం వద్ద నివాళి అర్పించారు. ఆయన గత 30 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సేవలు అందించారనీ వారు లేని లోటు తీరని నష్టమని పార్టీలో ఎన్నో వడిదడుకులు ఎదుర్కొన్నారని బుద్వేల్‌లో బీజేపీ కార్యకర్తలు లేని టైమ్ నుంచి ఆయన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరని సదానందం, సత్యనారయణముదిరాజ్, పసుపుల సందీప్‌ముదిరాజ్, బండారి బాలకృష్ణ, ఎస్.విఠల్, రాఘవేంద్రచారి, పి.సురేందర్, బి.కుమార్, చంద్రమౌళిగౌడ్, రాందేవ్‌రెడ్డి, వీరాచిరి, విజయ్, ఈ.వేణుగోపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



**బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ రామిడి కళావతి నగర్ కమిటి హాల్, తిరుమల నగర్ కమ్యూనిటీ హాల్ లో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బడంగ్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి - (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

## జ్యోతి సంస్థ చేసే సేవలు అభినందనీయం

- **నలుగురుతో ఏర్పడి 45 మందికి చేరుకున్న జ్యోతి సేవా సంస్థ**
- **84వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న జ్యోతి సేవా సంస్థ**



**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ నగరంలోని సనత్ నగర్ లో గల ఆస్బెస్టాస్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించి సమాజానికి ఏదో ఒక మంచి చేయాలని ఆలోచనతో సుబ్రహ్మణ్యం, దయానంద్, సత్యనారాయణ, హనుమంతరావు లు జ్యోతి సేవా సంస్థను ఎన్నుకొని నిరుపేదలకు సేవలను అందించేందుకు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో 2004 జనవరి 26 న ప్రారంభించిన జ్యోతి సేవా సంస్థ ఈనాటికి 21 సంవత్సరాలు నిర్విఘ్నంగా సేవలందించారు. అదే కంపెనీలో విధులు నిర్వహించిన 15 మందిని వారి బోర్డు మెంబర్స్ గా చేర్చుకొని ప్రతినెల ప్రతి ఒక్కరూ 50 రూపాయల చొప్పున జమచేసి సంవత్సరానికి కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రస్తుతం 45 మందితో ఈ జ్యోతి సేవా సంస్థ కొనసాగుతుంది. ఈ తరుణంలో ఆదివారం ముషీరాబాద్ బస్టాండ్ వెనకాల గల నైటింగేల్ గర్ల్స్ హెూమ్ లో సుమారు వందమందికి ఉచిత భోజనాన్ని అందించారు. జ్యోతి సేవా సంస్థల గా ప్రతి ఒక్కరు విధిగా చుట్టుపక్కల వారికి, నిరుపేదలకు యువత ముందుకు రావాలని జ్యోతి సేవా సంస్థ పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో తమకు తోచినంత సహాయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని జ్యోతి సేవా సంస్థఅధినేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సేవ సంస్థ నిర్వాహకులు సాయి కిషోర్, దాస్, ఉమా ప్రసాద్, నరసింహ, వెంకట్రావు, నారాయణ, బాల్రాజ్, ప్రకాష్ , మురళి తదితరులు పాల్గొన్నారు.